# మార్గం సత్యం జీవం

ప॥ మార్గం సత్యం జీవం - క్రీస్తేసని చాటేద్దాం
చేయి చేయి కలిపి - ప్రభురాజ్యం కట్టేద్దాం

1. సృష్టికి కారకుడు - జనులందరి రక్షకుడు
శాంతి స్థాపకుడు - మహా దేవుడు యేసతడు
పదరా ఈ వార్తను చాటుతు దేశదేశాలకు
ఎదురే లేదింక మనకు ఆత్మ ఉన్నందుకు

2. రాజుల రాజతడు - ప్రతి ప్రభువుకు ప్రభువతడు
రానైయున్నాడు - కొదమ సింహమై ఓనాడు
పదరా ఈ వార్తను చాటుతు దేశదేశాలకు
ఎదురే లేదింక మనకు ఆత్మ ఉన్నందుకు

# యుద్ధము యెహోవాదే

ప॥ యుద్ధము యెహోవాదే - (4)

1. రాజులు మనకెవ్వరు లేరు - శూరులు మనకెవ్వరు లేరు
   సైన్యములకు అధిపతియైన యెహోవా మన అండ ॥యుద్ధము॥

2. వ్యాధులు మనలను పడద్రోసిన - బాధలు మనలను కృంగదీసిన
   విశ్వాసమునకు కర్తయైన యేసయ్య మన అండ ॥యుద్ధము॥

3. యెరికో గోడలు ముందున్న - ఎఱ్ఱ సముద్రము ఎదురైన
   అద్భుత దేవుడు మనకుండ భయమేల మనకింక ॥యుద్ధము॥

4. అపవాదియైన సాతాను - గర్జించు సింహమువలె వచ్చిన
   యూదా గోత్రపు సింహమైన యేసయ్య మన అండ ॥యుద్ధము॥

# యుద్ధవీరుడా కదులు

ప॥ యుద్ధవీరుడా కదులు ముందుకు – పాలు తేనెల నగరుకు
వెట్టి చాకిరి పోయె వెనుకకు – విడుదలిచ్చెగా రక్తం మనలకు
॥లేదు మనకిక అపజయం యేసు రక్తమే మన జయం
హల్లెలూయా! హోసన్న! – (3) మనదే విజయం
హల్లెలూయా! హోసన్న! – (3) మనదే విజయం॥

1. ఏదేమైనా గాని ఎదురేమున్న గాని ముందుకే పయనము
ఎర్రసంద్రమైన యెరికో గోడలైన మేం వెనుకడుగు వేయము
యేసుడే సత్య దైవం అంటూ సిలువను చాటుతాం
అడ్డుగా ఉన్న సాతాను కోటలన్నిటి కూల్చుతాం ॥లేదు॥

2. పగలు మేఘస్తంభం రాత్రి అగ్ని స్తంభమై ప్రభువు తోడుండగా
చింతయే లేదు ఏ కొదువ లేదు నిస్సత్తువే రాదుగా
ఆకలి తీర్చ మన్నా కురియును యేసుని నీడలో
దాహము తీర్చ బండయే చీలెను కలువరి సిలువలో ॥లేదు॥

3. గొర్రె పిల్ల రక్తం యేసు దివ్య వాక్యం మాకిచ్చెను బహుబలం
శక్తిచేత కాదు బలముచేత కాదు ప్రభు ఆత్మతో గెలిచెదం
యేసుని గొప్ప వాగ్దానములే నింపెను నిబ్బరం
యేసుని యందు విశ్వాసమె మా విజయపు సూచకం ॥లేదు॥

# యేసు దేవుని ఆరాధికులం

ప॥ యేసు దేవుని ఆరాధికులం - వెనుక చూడని సైనికులం
మరణమైనా శ్రమ ఎదురైనా బెదిరిపోని విశ్వాసులం - (మేం)
॥మా యేసుడే మా బలం - మా యేసుడే మా జయం -
ప్రాణమిచ్చి, మృతిని గెల్చిన, యేసురాజే మా అతిశయం - (తన)॥

1. షద్రకు మేషాకు అబెద్నగోలను
అగ్నిగుండంలో త్రోయబోగా
నెబుకద్నెజరు మాకు చింతయే లేదులే!
మా దేవుడు మమ్మును రక్షించులే !
అని తెగించి, విశ్వసించి ముగ్గురు నలుగురై జయించిరే - (వారు)

2. శత్రు సైన్యము దండెత్తి వచ్చెగా
యెహోషాపాతు ప్రార్థన చేసెగా
యుద్ధం నాదని దేవుడు సెలవిచ్చెగా!
భయమేలేక వారు జయగీతం పాడెగా!
ఆత్మతోడ, స్తుతియిస్తుండ, దేవుడే యుద్ధం జరిగించెగా - (వారు)
(గెలిపించెగా) ॥మా యేసుడే॥

# రోషం కలిగిన క్రైస్తవుడా

ప॥ రోషం కలిగిన క్రైస్తవుడా – హద్దులే నీకు లేవు
జీవం కలిగిన సేవకుడా ఎదురే నీకు లేదు

॥కొండలు ఆపలేవు లోయలు ఆపలేవు మెట్టలు ఆపలేవు
యేసు నీతో ఉండగా యేసు నీలో ఉండగా
హల్లె హల్లె హల్లెలూయా – (4)॥

1. ఎవరూ చేరని ప్రాంతాలు యేసుకే స్వంతం చేయాలి ॥కొండలు॥

2. సాతాను క్రియలను లయపరచి దేవుని రాజ్యం కట్టాలి ॥కొండలు॥

3. ఎవరూ చేయని పనులన్ని నీవే నీవే నీవే చేయాలి॥కొండలు॥

4. సృష్టికర్త చేసిన ఈ సృష్టి యేసుకే స్వంతం కావాలి ॥కొండలు॥

# శుద్ధ హృదయం కలుజేయుము

ప॥ శుద్ధ హృదయం కలుజేయుము - (2)
నాలోనా......

1. నీ వాత్సల్యం నీ బాహుళ్యం - నీ కృప కనికరం చూపించుము
పాపము చేశాను దోషినై యున్నాను
తెలిసియున్నది నా అతిక్రమమే
తెలసియున్నవి నా పాపములే
నీ సన్నిధిలో నా పాపములే ఒప్పుకొందునయా! ॥శుద్ధ॥

2. నీ జ్ఞానమును, నీ సత్యమును - నా ఆంతర్యములో పుట్టించుము
ఉత్సాహ సంతోషం నీ రక్షణానందం
కలుగచేయుము నా హృదయములో - (2)
నీ సన్నిధిలో పరిశుద్ధాత్మతో నన్ను నింపుమయ్యా ॥శుద్ధ॥

# ప్రభు నామం నా ఆశ్రయం

ప॥ ప్రభు నామం నా ఆశ్రయమే - ఆయనను స్తుతించెదను

1. యెహోవా యీరే - అన్నింటిని చూచుకొనును
   కొదువలేదు నాకు కొదువలేదు ॥ప్రభు॥

2. యెహోవా రాఫా - స్వస్థతనిచ్చును
   భయము లేదు నాకు భయము లేదు ॥ప్రభు॥

3. యెహోవా షాలోమ్ - శాంతినిచ్చును
   శాంతి దాత నా శాంతి దాత ॥ప్రభు॥

4. యెహోవా నిస్సియే - ఎల్లప్పుడు జయమిచ్చును
   జయమున్నది నాకు జయమున్నది ॥ప్రభు॥